ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 270 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 19 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల నిర్వహణకు
# కేబినెట్ ఆమోదం




**చరిత్రలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం**

**హైదరాబాద్ మెట్రో 2వ దశకు సంబంధించిన అంశాలపై చర్చలు**

మేడారం, జనవరి 18 (ప్రభాత ఉదయం)

మేడారంలో హరిత హోటల్‌లో సుమారు 2 గంటలపాటు సుదీర్ఘంగా మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పలు అంశాలపై కీలక అంశాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, ములుగు జిల్లాలో సాగునీరు అందించేందుకు పొట్లపూర్ ఎత్తిపోతల పథకం, గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం సీఎం, మంత్రులు మేడారం ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాకతీయులపై కత్తిదూసిన ధీరవనితలు : కేబినెట్ సమావేశాన్ని ఇప్పటి వరకు హైదరాబాద్ దాటి ఎక్కడా ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తొలిసారి హైదరాబాద్‌ను దాటి మేడారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. అతిపెద్ద గిరిజన జాతర, మేడారం జాతర అని కొనియాడారు. జనాల కోసం కాకతీయులపై కత్తిదూసిన ధీరవనితలు సమ్మక, సారక్కలని పేర్కొన్నారు. తాను టీపీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు హాత్ సే హాత్ జోడో యాత్రను ఇక్కడి నుంచే ప్రారంభించినట్లు గుర్తుచేశారు. సమ్మక్క-సారక్కల ఆశీర్వాదంతోనే హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతమైందన్నారు. ఇద్దరు ఆడబిడ్డల నేతృత్వంలో సమ్మక్క-సారక్క జాతర

..మిగతా 2లో



## హైదరాబాద్‌కు తిరుగు పయనం

**కొర్లపహాడ్, పంతంగి టోల్ ప్లాజా వద్ద సాధారణ పరిస్థితి**

**కోదాడ, చిట్యాల, పెద్దకాపర్తి, చౌటుప్పల్ వద్ద నెమ్మదిగా సాగుతున్న వాహనాలు**

**అన్ని మార్గాల్లో వాహనాల రద్దీని క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు**

హైదరాబాద్, జనవరి 18 (ప్రభాత ఉదయం)

సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి ఏపీలోని సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణం అవుతున్నారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కొర్లపహడ్, పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు హైవే పై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. టోల్ ప్లాజా వద్ద సాధారణ రద్దీ : ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా

..మిగతా 2లో

## ఈసారి 3 కాదు 6 కోచ్‌లు



**కొత్త మెట్రో రైళ్ల కొనుగోలుకు ప్రతిపాదనలు**

**ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు మెట్రో రైళ్ల కొనుగోలుకు ప్రతిపాదన**

**కొత్తగా కొనేవి ఆరు కోచ్‌లవని తెలిపిన అధికారులు**

**ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వాటి కొనుగోలుకు టెండర్లు**

హైదరాబాద్, జనవరి 18 (ప్రభాత ఉదయం)

మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ఓవైపు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే మరోవైపు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు మెట్రో రైళ్ల కొనుగోలుపై హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) దృష్టి సారించింది. 10 రైళ్లను కొనాలని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ప్రస్తుతం మూడు కోచ్‌ల రైళ్లు ఉన్నాయి. కొత్తగా కొనాలని ప్రతిపాదించినవి ఆరు కోచ్‌లవని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వాటి కొనుగోలుకు టెండర్లు పిలవనున్నట్లు

..మిగతా 2లో




## టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను ప్రజలు మార్చాలనుకుంటున్నారు

**ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ, జనవరి 18 (ప్రభాత ఉదయం)

బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ-బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని సూచన బంగాల్‌లోని 15ఏళ్ల మహా జంగిల్‌రాజ్ పాలనకు ముగింపు పలకాలని రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు అనుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, అధికార టీఎంసీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. వికసిత భారత్ లక్ష్య సాధనకు వికసిత ఈశాన్య భారతం కూడా ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణం కోసం అభివృద్ధి చెందిన ఈశాన్య భారతం అనే లక్ష్యాన్ని అందుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే బంగాల్ అంతటా వందల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు పునాది వేసే అవకాశం నాకు లభించింది. శనివారం దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును బంగాల్ నుంచి ప్రారంభించాం. బంగాల్‌కు దాదాపు అర డజను కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా లభించాయి. ఆదివారం మరో మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించాం. ఈ రైళ్లలో ఒకటి నా పార్లమెంటరీ నియోజకవర్గమైన కాశీ, బంగాల్ మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు

"టీఎంసీ ప్రభుత్వం బంగాల్‌తో పాటు దేశ భద్రతతో చెలగాటం ఆడుతోంది. కాబట్టి ముఖ్యంగా ఇక్కడి యువత చాలా అప్రమత్తంగా ఉండాలి. టీఎంసీ ఇక్కడ చొరబాటుదారులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోంది. చొరబాటుదారులను రక్షించడానికి అది నిరసనలు చేపడుతోంది. గత 11 సంవత్సరాలుగా బంగాల్ సరిహద్దులో కంచె వేయాలని కేంద్రం కోరుతోంది. అందుకు భూమి అవసరమని టీఎంసీ ప్రభుత్వానికి కేంద్రం పదే పదే లేఖలు రాస్తోంది. కానీ టీఎంసీ పట్టించుకోవడం లేదు. బంగాల్ ప్రజలకు సేవ

..మిగతా 2లో



## భారత్ నాకు స్ఫూర్తి ఇండియానే నా గురువు

**కాంట్రవర్సీ కామెంట్స్‌పై ఏఆర్ రెహమాన్ వివరణ**

**ఎవరినీ బాధపెట్టాలనేది తన ఉద్దేశం కాదని వెల్లడి- సోషల్ మీడియాలో పోస్ట్**

న్యూఢిల్లీ, జనవరి 18 (ప్రభాత ఉదయం)

బాలీవుడ్‌పై ప్రముఖ సంగీత దర్శకుడు ూా= రెహమాన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దూమారం రేపిన నేపథ్యంలో ఆయన స్పష్టతనిచ్చారు. కొన్ని సందర్భాల్లో ఒకరి ఉద్దేశాలను ఇతరులు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని తన మాటలతో ఎప్పుడూ ఎవరినీ బాధ పెట్టాలని కోరుకోలేదన్నారు. ఈమేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో రెహమాన్ ఓ వీడియో పోస్ట్ చేశారు. తనకు భారతదేశం స్ఫూర్తి అని, ఇండియానే తన గురువు, ఇల్లు అని అన్నారు. భారతీయుడిగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పిన రెహమాన్, సంగీతమనేది ఎల్లప్పుడూ దేశ సంస్కృతిని

..మిగతా 2లో

## పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది

**కానీ విపక్షానికి ఒంటి నిండా విషమే': మంత్రి పొంగులేటి**

ఖమ్మం జనవరి 18 (ప్రభాత ఉదయం)

"పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉందని, వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాల, మద్దులపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రారంభం, జేఎన్టీయూహెచ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, పాలేరు లింక్ కెనాల నిర్మాణం కోసం శంకుస్థాపన దాదాపు రూ. 364కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని



నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.

**ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది!**

అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, ట్వీట్టర్ టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా

..మిగతా 2లో

# ఈసారి 3 కాదు 6 కోచ్‌లు

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు. రద్దీ సమయాల్లో ఆరు కోచ్‌ల కొత్త రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ఇవి వస్తే రద్దీని తట్టుకునేందుకు సరిపోతుంది. మెట్రో స్వాధీనం వరకు వేచి చూడకుండా ప్రభుత్వం అనుమతి ఇస్తే ముందుగానే టెండర్లకు వెళ్లే ఆలోచనలో హెచ్‌ఎంఆర్‌ఎల్ ఉంది.

స్వాధీన ప్రక్రియ ఏ దశలో ఉందంటే? : మెట్రో యాజమాన్య బదిలీ ప్రక్రియపై ఐడీబీఐ క్యాపిటల్‌ను ఆర్థిక సలహాదారుగా నియమించారు. ఈ సంస్థ మదింపు ప్రక్రియ చేపట్టింది. మరో వారం రోజుల్లో వీరి నివేదికను సర్కారుకు అందజేసే అవకాశం ఉంది. సాంకేతిక అంశాల కోసం మరో కమిటీ నియమించే పనిలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఉంది.



ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాల్సి ఉంది : ఇటీవల హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై సీఎంకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి లేఖ రాశారు. మెట్రో రెండో దశపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. మెట్రో తొలిదశను ఎల్ అంట్ టీ నుంచి తెలంగాణ ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాల్సి ఉందని ఆయన చెప్పారని పేర్కొన్నారు. మెట్రో టేకోవర్ ఒప్పందాలు, దానికి సంబంధించిన లావాదేవీలు ఇంకా పూర్తి చేయలేదని ఆయన చెప్పారని తెలిపారు. ఈ లావాదేవీల ప్రక్రియ జరిగిన తరువాత హైదరాబాద్ మెట్రో రెండో దశపై కేంద్రం చర్యలు చేపడుతుందని తెలిపారని వెల్లడించారు.

మెట్రో రెండో దశకు అంగీకారం : కేంద్రం ఇప్పటికే మెట్రో రెండో దశకు అంగీకరించినట్లు మనోహర్ లాల్ ఖట్టర్ చెప్పారని, రెండో దశపై కమిటీ ఏర్పాటుకు సైతం నిర్ణయం తీసుకున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ సంస్థ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డితో కూడా చర్చించి నిర్ణయం తీసుకున్నామని ఖట్టర్ చెప్పారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

త్వరగా ప్రతిపాదనలు పంపండి : ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని చెప్పారు. అయితే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ప్రతిపాదించలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు అధికారుల పేర్లు పంపాలని కిషన్ రెడ్డి కోరారు. ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి హైదరాబాద్ మెట్రోను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అనంతరం వీలైనంత త్వరగా మెట్రో రెండో దశ ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలని కిషన్ రెడ్డి కోరారు.

ఉమ్మడి భాగస్వామ్యంలో : 2026 మార్చి 31లోగా తొలి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. కాగా రెండో దశలో విస్తరణ ప్రతిపాదనలు పంపాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. మెట్రో రైలు 2(ఏ)లో సుమారు 5 మార్గాలు ఉన్నాయి. 2(బి)లో 3 మార్గాలు ఉన్నాయి. ఈ రెండు మార్గాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంలో రెండో దశను నిర్మించాలని నిర్ణయించారు. అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి గతంలోనే రాష్ట్ర సర్కారు ప్రతిపాదనలు పంపగా అనుమతి రాలేదు.

## మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల నిర్వహణకు

# కేబినెట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాట్లు వైభవంగా జరుగుతున్నాయని, ఉత్తరాదిలో కుంభమేళా తరహాలో దక్షిణాదిలో సమ్మక్క-సారక్క జాతర జరుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మేడారం పనులు చేసినందుకు తన జన్మ ధన్యమైందని పేర్కొన్నారు. ఎవరేమనుకున్నా తకు సంబంధం లేదని మంచి పని చేసేటప్పుడు అంటూనే ఉంటారని అన్నారు.

మేడారంలో 27వ కేబినెట్ : కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా మేడారంలో 27వ కేబినెట్ భేటీ నిర్వహించామని, మంత్రి సీతక్క చొరవతో సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రుల ఏకాభిప్రాయంతో అద్భుతంగా సమావేశం జరిగిందని పొంగులేటి పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలకు భూముల కేటాయింపునకు ఆమోదం తెలిపామన్నారు. గడువు పూర్తయిన 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులు, డివిజన్లలో వీలైనంత త్వరగా ఎన్నికలు జరపనున్నట్లు తెలిపారు. ఇప్పటికే డెడికేషన్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, దాని ప్రకారమే రెండు రోజుల క్రితం రిజర్వేషన్లు ఖరారయ్యాయన్నారు.



మున్సిపల్ ఎన్నికలకు ఆమోదం : వీలైనంత త్వరగా ఎన్నికలు మున్సిపల్ జరపాలని క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించిందని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు రానున్నాయని, శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని, టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటుకు ఫిబ్రవరి 15లోపు కన్సల్టెన్సీ నివేదిక ఇస్తుందని తెలిపారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించి కేబినెట్ సమావేశంలో చర్చించామన్న మంత్రి మెట్రో ఫేస్-2 ఏ, బి దశలకు సంబంధించి భూసేకరణకు రూ.2,787 కోట్లు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

మేడారంలోని హరిత హోటల్‌లో ప్రారంభమైన తెలంగాణ మంత్రివర్గ సమావేశం, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగింది. హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం జరగడం చరిత్రలో ఇది మొట్టమొదటిసారి. మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించిన సంగతి తెలిసిందే.

కేబినెట్ భేటీకి ముందు సీఎం, మంత్రులు మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. మహాజాతర భద్రతా ఏర్పాట్ల గురించి పోలీసులను వివరాలు తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు, ఏఐ టెక్నాలజీని వినిగించడం వాటి పనితీరును ఉన్నతాధికారులు సీఎంకి వివరించారు.

## హైదరాబాద్‌కు తిరుగు పయనం

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ మళ్లించారు. మాచర్ల, నాగార్జునసాగర్, పెద్దవూర, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తున్నారు. నల్గొండ, మర్రిగూడ బైపాస్, మునుగోడు, నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ మళ్లింపు చేపట్టారు. విజయవాడ నుంచి వచ్చే భారి వాహనాలను కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ప్రస్తుతం పంతంగి టోల్ ప్లాజా వద్ద సాధారణ రద్దీ మాత్రమే ఉంది.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి : దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా భర్త, కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. నల్గండ జిల్లాలోని మల్కాపురం వద్ద విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్ లోని గుర్రంగూడకు చెందిన దంపతులు పి.దుర్గ (25), ఆమె భర్త, కుమారుడు స్కూటీపై చెరువుగట్టులోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఆదివారం ఉదయం తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుకనుంచి స్కూటీని ఢీ కొట్టింది. దీంతో వారు కింద పడ్డారు. వాహనంపై ఉన్న దుర్గ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. గాయాలపాలైన ఆమె భర్త, కుమారుడిని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది

మొదటి పేజీ తరువాయి...

సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం అని అన్నారు. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలని, ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.

తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మీ కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశా:

**మున్సిపల్ ఎన్నికల వేళ**

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**



మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ముఖ్య అనుచరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అప్పటి పరిస్థితుల వల్ల కాంగ్రెస్‌లో చేరాల్సి వచ్చింది. చేరినా ఏం లాభం జరుగలేదు. కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశాను. మూడుసార్లు బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచా. ఇందులోనే ఉండి ఉంటే బాగుండేది. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. రేపు జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించండి అని మహిపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు ఇప్పటికే మహిపాల్ రెడ్డి బీఆర్‌ఎస్ ముఖ్యనేతలకు టచ్‌లో ఉన్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే తన అనుచరులను ఒక్కొక్కరిని కారెక్కిస్తున్నారని టాక్. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి కూడా గులాబీ కండువా కప్పుకోవడం ఖాయమనే గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీ ఫిరాయింపుల కేసులో మహిపాల్ రెడ్డికి స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. కానీ ఇంకా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. దీంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయా అన్నది తేలాక మహిపాల్ రెడ్డి తిరిగి గులాబీ పార్టీలోకి వెళ్తారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏ విధంగా స్పందిస్తారో అని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## భారత్ నాకు స్ఫూర్తి

# ఇండియానే నా గురువు

మొదటి పేజీ తరువాయి...

అనుసంధానించేందుకు, వేడుకగా చేసుకునేందుకు, గౌరవించేందుకు ఒక మార్గంగా ఉందని తెలిపారు.

వేవ్స్ సమిట్‌లో ప్రధాని మోదీ ఎదుట ప్రదర్శించిన ఝూలా సంగీతం నుంచి యువ నాగా సంగీతకారులతో కలిసి పనిచేయడం వరకు ప్రతి ప్రయాణం తన లక్ష్యాలను బలపర్చిందని చెప్పారు. దేశంలో మొట్టమొదటి మల్టీకల్చరల్ వర్చువల్ బ్యాండ్‌ను సృష్టించడం నుంచి హాన్స్ జిమ్మర్‌తో కలిసి రామాయణం సినిమాకు సంగీతం అందించిన ప్రతి ప్రయాణం సైతం తన లక్ష్యాలకు బలపరిచినట్టు పేర్కొన్నారు.కొద్దిరోజుల క్రితం 'బీబీసీ ఏషియన్ నెట్‌వర్క్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడుతూ బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిందీ చిత్ర పరిశ్రమలో అధికార కేంద్రాలు మారాయని, సృజనాత్మకత లేని వ్యక్తుల చేతుల్లోకి నిర్ణయాధికారాలు వెళ్లాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో, తనకు అవకాశాలు రాకపోవడానికి మతపరమైన కోణంకూడా ఉండి ఉండవచ్చని, ఆ విషయం నేరుగా కాకపోయినా ఇతరుల ద్వారా తన చెవిన పడిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్నే రేపాయి. దీనిపై పలువురు ప్రముఖులు అభ్యంతరం వ్యక్తం చేశారు.రెహమాన్ వ్యాఖ్యలు ప్రమాదకరంగా ఉన్నాయని రచయిత్రి శోభా డే మండిపడ్డారు. రెహమాన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని తాను నమ్మలేకపోతున్నానని, మతం కారణంగానే ఆయనకు అవకాశాలు తగ్గుతున్నాయనే దాన్ని నమ్మనని ప్రముఖ స్క్రీన్ రైటర్ జావేద్ అక్తర్ పేర్కొన్నారు. ఒకవేళ అదే కారణమైతే కొందరు హీరోలు ఇప్పుడు స్టార్ హీరోలుగా ఉండేవారు కాదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే రెహమాన్ వివరణ ఇచ్చారు. అలాగే రెహమాన్ ఇదే ఇంటర్వ్యూలో గతేడాది రిలీజైన 'ఛావా' సినిమాపైనా కామెంట్స్ చేశారు. ఈ సినిమా విభజించేలా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్‌పై బాలీవుడ్ నటి కంగనా రనౌత్ మండిపడ్డారు. ఇండస్ట్రీలో ఆయనంత పక్షపాతం చూపించే మనిషిని చూడలేదంటూ విరుచుకుపడ్డారు. "ప్రియమైన ఏఆర్ రెహమాన్, నేను ఒక కాషాయ పార్టీకి (బీజేపీ) మద్దతు ఇస్తున్నందుకు ఈ సినీ పరిశ్రమలో ఎంతో వివక్షను, పక్షపాతాన్ని ఎదుర్కొంటున్నాను.

## టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను

# ప్రజలు మార్చాలనుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి...

చేయాలని నేను అనుకుంటున్నాను. కానీ కేంద్ర పథకాలను ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటుంది. బంగాల్ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న టీఎంసీ ప్రభుత్వాన్ని శిక్షించకూడదా? వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బంగాల్ ప్రజలు కిరాతక టీఎంసీని తప్పకుండా శిక్షిస్తారు. బంగాల్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వ అవసరం. జాతీయ భద్రతతో టీఎంసీ ఆటలు ఆడుతోంది. వారి ఓట్ బ్యాంక్ అయిన అక్రమ చొరబాటుదారులను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. నకిలీ పత్రాలతో బంగాల్‌లో నివసిస్తున్న అక్రమదారులను గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపాలి."

--నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి




అసోం తర్వాత బంగాల్‌లోని హూగ్లీలో ప్రధాని పర్యటించారు. బాలాగఢ్ వద్ద ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్, రోడ్ ఓవర్ బ్రిడ్జి, ఎక్స్‌టెండెడ్ పోర్ట్ గేట్ సిస్టమ్ వంటి 830 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కింద బాలాగఢ్‌ను ఏడాదికి 2.7 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు. రద్దీగా ఉండే పట్టణ కారిడార్ల నుంచి నౌకలను మళ్లించడం ద్వారా కార్గో తరలింపు సామర్థ్యాన్ని భారీగా పెంచనున్నారు. వీటితో పాటు కోల్‌కతాను దిల్లీ, వారణాసి, చెన్నైలకు అనుసంధానించే మూడు అమృత్ భారత్ రైళ్లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. జయరాంబటి-బరోగోపీనాత్‌పూర్-మయ్నాపూర్ రైలు లైనుతో పాటు ఆ మార్గంలో ఓ రైలును ప్రారంభించారు.

# బంగ్లాదేశ్, రోహింగ్యాలను అరెస్టు చేసి వారి దేశాలకు పంపించాలి





మాట్లాడుతున్న డాక్టర్ శశిధర్

గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లీం చొరబాటు దారులను అరెస్టు చేసి వారి దేశాలకు తిప్పి పంపాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశిధర్, ఉపాధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్, కార్యదర్శి బద్ధం మహిపాల్ రెడ్డి లు అన్నారు. జాగో భాగ్యనగర్... ఛలో బాలాపూర్ పేరుతో ఈ నెల 24న బాలాపూర్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభ పోస్టర్ రిలీజ్ ను ఆదివారం ఉప్పర్ పల్లి లోని బీజేపీ కార్యాలయంలో అవిష్కరించారు. అనంతరం రాజేంద్రనగర్ అసెంబ్లీ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్, కో కన్వీనర్లు బొక్క బాల్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, భాగ్యనగరం హిందు బంధువులారా.. మేల్కొనండి.... ముంచుకొస్తున్న ముప్పును గర్తించండి. .. అని కోరారు. మన భాగ్యనగరం మన పూర్వీకుల త్యాగ ఫలితమని, మన సంస్కృతి కి నిలయమన్నారు. ఒక వైపు ఐటీ హబ్ అని, విశ్వనగరం అని మురిసిపోతుంటే మరో వైపు నిశ్శబ్దంగా మన నగరం ఒక అగ్ని పర్వతంపై కూర్చుందన్నారు. మన ఉనికికే ఎసరుపెడుతున్న శక్తులపై గళం ఎత్తాల్సిన సమయం వచ్చిందన్నారు. సంస్కృతి, ధర్మం పై దాడి, దేవాలయాల ధ్వంసం చేయడం, మన పండుగలపై భౌతిక దాడులకు పాల్పడటం, అక్రమ గోవధ చేయడం లాంటి వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. కులాల పేరుతో విడి పోకుండ హిందువుగా ఒక్కటవ్వాలన్నారు. అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తున్న మతోన్మాత శక్తులను గుర్తించి సామాజికంగా బహిష్కరించాలన్నారు. 1980 నాటి సామూహిక గణేశ్ నిమజ్జనోత్సవ స్ఫూర్తిని మళ్లీ రగిలించి మన పోరాటాన్ని చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ గుప్తా, సంజయ్, ఎన్. మల్లారెడ్డి, ఎం. కొమురయ్య, పి.మల్లేశ్ యాదవ్, బైతి శ్రీధర్, చంద్రయ్య, ఎస్. వెంకటేశ్, సూరెడ్డి వినయ్ రెడ్డి, మహేశ్ యాదవ్, కాడెం సుదాకర్, విజయ్, రాచూరి రాజశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, పవన్, అభినయ్ గౌడ్, తిరుమలేశ్, వంశీ, రాజ మహేశ్, కరుణాకర్, గణేశ్, ప్రవీణ్, వేణుగోపాల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## వాహనాలు అతివేగంగా నడపవద్దు: ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సీహెచ్ రాజు

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

వేగంగా వాహనాలు నడుపవద్దని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చాలా ప్రమాదమని, సిగ్నల్ జంప్ చేయకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు తెలిపారు. అరైవ్.. అలైవ్ క్యాం పైన్ లో బాగంగా ఆదివారం ఆరాంఘర్ చౌరస్తా ప్రాంతంలో ఉన్న లక్ష్మీనారాయణ విల్లాస్ లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.



ఖమ్మం సభకు వెళ్తున్న సీపీఐ నాయకులు

## ఖమ్మంకు తరలివెళ్లిన సీపీఐ నాయకులు

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీఐఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భం గా ఆదివారం ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల నుంచి ఆ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ శ్రేణులు వెళ్లిన వాహనాలకు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డిలు జెం డాలు ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 100 సంవత్సరాలుగా పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం ఏ రియాజ్, జె ఆనంద్ గౌడ్, జి.సత్యం తదితరులు పాల్గొన్నారు.



బుద్వేల్‌లో అమ్మవారికి బోనం సమర్పించడానికి వెళ్తున్న భక్తులు

## బుద్వేల్ రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి పండుగ అనంతరం వచ్చే ఆదివారం రోజు అమ్మవారికి బోనాలు సమర్పించడం అనవాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు చేస్తారు. ప్రజలందరు చల్లంగా ఉండాలని, ఎవరికి అనారోగ్య సమస్యలు రావద్దని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని బుద్వేల్ రజక సంఘం నాయకులు తెలిపారు.







ప్రేమావతిపేట శ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## శ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో ఎడ్లకాడి సరస్వతి ఆధ్వర్యంలో అన్నదానం

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

ఆమవాస్య సందర్భంగా ఆదివారం ప్రేమావతిపేట్ శ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో ఎడ్లకాడి సరస్వతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏస్ వెంకటేశ్ పాల్గొని పూజలు చేశారు. ఎస్ వెంకటేశ్ ను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, కవ్వగూడెం హరినాథ్ లు సన్మానించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్ తో పాటు ప్రేమావతిపేట్ కు చెందిన పలువురు య వకులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్లకాడి సరస్వతి, తదితరులు



మాజీ ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, తదితరులు

## రాజేంద్రనగర్‌లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి గా ఉన్న కాలం నుంచే అన్ని వర్గాలలో రాజకీయ చైతన్యం ప్రారంభమైందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి ని పురస్కరించుకుని ఆదివారం అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి రామేశ్వర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో అవకాశాలు వచ్చాయంటే అది ఎన్టీ రామారావు కృషి తోనే అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నేటికి అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎనుగుల క్రిష్ణారెడ్డి, సోమారం రాజ్ కుమార్, బర్ల జం గయ్య, సనివెల్లి చంద్రశేఖర్ రెడ్డి, అగిశెట్టి బాల్ రాజ్. నాగులపల్లి వెంకటేశ్, ఎం డీ ఆజం, ఎం జయవంత్ రావు, కె కొండారెడ్డి, పి ప్రవీణ్ కుమార్, రావుల బాలప్ప, మురళీధర్రావు, చంద్రశేఖర్, పాండా(పంతులు), వహీద్ ఖాన్, ఎండీ భారీ, రివాజ్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



నవ జ్యోతి యూత్ క్లబ్ కార్యవర్గ సభ్యులు

## నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 తేదీలలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 25, 26వ తేదీలలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్ ఓ ప్రకటన లో తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు కబడ్డీ పోటీలు, ఓపెన్ టూ ఆల్ పద్ధతిన వాలీబాల్ పోటీలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. వాలీబాల్ లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కబడ్డీ లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలను అం దజేస్తామన్నారు. చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 24వ తేదీ లోగా తమ పేర్లను క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్ గంగాధర్ సెల్ 9010072324, క్రీడల కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్ సెల్ 9160656956 నెంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్వేల్‌లో ఉచిత మెగా వైద్య శిభిరం







వైద్య పరీక్షలు చేయించుకుంటున్న బుద్వేల్ కుసుమ హరనాథ బాబా మందిరం చైర్మన్ కె శ్రీనివాస్ గౌడ్.. బుద్వేల్‌లో ఉచిత మెఘా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న గోల్డెన్ హోమ్స్ డెవలపర్స్ నిర్వాహకులు సుజాత్ పటేల్.. మందుల పంపిణీ

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం):**

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉం డాలని ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో బస్తీలు, కాలనీలలో ఉచిత మెగా వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని గోల్డెన్ హోమ్స్ డవలపర్స్ నిర్వాహకులు సుజాత్ పటేల్ అన్నారు. ఆదివారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆల్ ఖైర్ సోసైటీ ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీ హస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని ప్రారంభించిన సుజాత్ పటేల్ మాట్లాడుతూ, చిన్న పిల్లలు, పెద్దలు, మహిళలకు కావాల్సిన అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందజేసిన ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ డాక్టర్లకు, ఆల్ ఖైర్ సొసైటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు చిన్న పిల్లలకు వచ్చే సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న ఆనారోగ్య పరిస్థితులు, అనేమియా, విటమిన్ లోపాల గురించి డాక్టర్లు ఎంతో చక్కగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం బుద్వేల్ ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు. ఆల్ ఖైర్ సొసైటీ ప్రతినిధులు అబ్దుల్ రఫీక్, వికార్ అహ్మద్, రషీద్ సిద్దిఖీ, ఆబేద్ బేగ్, షమీమ్ అహ్మద్ లు మాట్లాడుతూ, చాదర్ ఘాట్, పహడీషరీఫ్ ప్రాంతాలలో గల ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ సహకారంతో నగరంలోని అనేక ప్రాంతాలలో పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించి వారికి ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను పంపిణీ చేస్తు న్నామన్నారు. అవసరమైన వారికి తక్కువ ధరకే కంటి అద్దాల పంపిణీ, శస్త్ర చికిత్సలు, వివిధ రకాల ఆరోగ్య సేవలను అందిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ యూషరా సిద్ధిఖీ, డాక్టర్ షబనా అంజుమ్, డాక్టర్ పావని, డాక్టర్ సిద్ధిఖీ శేరిఖ్ లు ప్రజలను పరీక్షించి మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని క్యాంపు ఇంచార్జి బద్రున్నీసా దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో బుద్వేల్ కుసుమ హరనాథ బాబా మందిరం చైర్మన్ కె శ్రీనివాస్ గౌడ్, బుద్వేల్ కు చెందిన పుంజాల శ్రీనివాస్ గౌడ్, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

# చుక్క లింగారెడ్డి సేవలు మరువలేనివి

### సర్పంచ్ వెంకటమ్మ వెంకటరెడ్డి

### స్వర్గీయ లింగారెడ్డి 6 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన


### మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు

**అమరచింత, జనవరి 18(ప్రభాత ఉదయం)**

గ్రామాభివృద్ధి కోసం స్వర్గీయ చుక్కా లింగారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఈర్లదిన్నె సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకటరెడ్డి కొనియాడారు. ఆదివారం డిసిసిబీ మాజీ డైరెక్టర్, నర్వ పీఏసిఎస్ మాజీ చైర్మన్ స్వర్గీయ చుక్క లింగా రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా అమరచింత మండలం ఈర్లదిన్నె నందిమల్ల ఎక్స్ రోడ్ గ్రామాల్లో వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిన్న ఆశి రెడ్డి మాట్లాడుతూ...పీజేపీ భూనిర్వాసితుల కోసం చుక్క లింగారెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. స్వర్గీయ లింగారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ... చుక్క లింగారెడ్డి తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారనసమస్యలు చుక్క లింగారెడ్డి తన జీవితకాలంలోఎన్నో ప్రజా సమస్యలు పరిష్కరించడం తోపాటు గ్రామాలా అభివృద్ధికి బాటలు వేశారన్నారు.



ఈర్ల దిమాజీ సర్పంచ్ స్వర్గీయ చుక్క లింగారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు



స్వర్గీయ లింగారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామ సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి

పీజేపీ ముంపుబాధితుల తరపున పోరాడి పునారావసం కల్పించడంతో పాటు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేసిన మహానేత అని అభివర్ణించారు. చుక్క లింగారెడ్డి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈర్లదిన్నె గ్రామంలోని చుక్క లింగారెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, ఉపసర్పంచ్, మొరెడ్డి లక్ష్మమ్మ మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మమ్మచిన్న ఆశిరెడ్డి , మాజీ ఎంపీపీ డాక్టర్ చుక్క మాలతీరెడ్డి, చింతరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రామేశ్వరమ్మవెంకట్ రెడ్డి, కిష్టంపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, నందిమల్ల ఎక్స్ రోడ్డు ఉపసర్పంచ్ పరిగిభాస్కర్ రెడ్డి, నందిమల్ల సర్పంచ్ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మరాఠి రామలింగమ్మ లక్ష్మారెడ్డి, మిట్టనందిమల్ల మాజీ సర్పంచ్ సర్వారెడ్డి, ఫోర్త్ గ్రేడ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు మంత్రి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కే.మహేందర్ రెడ్డి, ఈర్లదిన్నె, చింతరెడ్డి పల్లి, మిట్టనందిమల్ల, నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామాల వార్డు సభ్యులు,మహిళమండల సభ్యులు, పీజేపీ నిర్వాసితులు, ఉద్యోగ సంఘం నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు నివాళులు అర్పించారు.



ఎంపీ ఈటల రాజేందర్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## లోతుకుంటలోని హనుమాన్ దేవాలయాన్ని తొలగించవద్దు:శివారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 18 ( ప్రభాత ఉదయం)**

లోతుకుంటలోని ప్రధాన రహదారిపై ఉన్న తొలగించవద్దని ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి అన్నారు. ఆదివారం ఆలయాలను పరిరక్షించుకోవాలి లోతుకుంట లోని హనుమాన్ దేవాలయాన్ని తొలగించకుండా చర్యలు చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో కలసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన లోతుకుంట లోని ప్రధాన రహదారిపై ఉన్న హనుమాన్ దేవాలయాన్ని తొలగించవద్దని అన్నారు. ఎలివేటర్ కారిడార్ నిర్మాణంలో రాజీవ్ రహదారి నీ విస్తరించే ప్రయత్నంలో పలు దేవాలయం లను, గ్రేవి యార్డ్స్ ను, పలు మసీదులను తొలగించే విధంగా చర్యలు చేపడుతున్నారని వినోద్ పత్రం ద్వారా విన్నవించామని చెప్పారు. ఇదే కోవలో లోతుకుంట హనుమాన్ దేవాలయం పట్ల పరిష్కారం చూపాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు వీటిలో రాజేందర్ ను కోరినట్లు వెల్లడించారు. ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారని కమిటీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, నాగేష్, ముత్యం రెడ్డి, సాయిబాబా, నీలకంఠం, జయప్రకాష్, వినయ్ కుమార్, రమేష్, దుర్గేష్, భీమ్ రెడ్డి, శంకరయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన నాయకులు

## రాజకీయ చైతన్యం కల్పించిన మహనీయుడు నందమూరి తారక రామారావు: వేముల సంజీవ గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) జనవరి 18 ( ప్రభాత ఉదయం):**

బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన మహనీయులు నందమూరి తారక రామారావు అని మాజీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ అన్నారు. ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని ఘట్కేసర్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ మాజీ సర్పంచ్ గణపురం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షులు సామల జగన్మోహన్ రెడ్డి, వేణుగోపాలరావు, సురేందర్ రెడ్డి, రాము, శ్రీనివాస్, ఆందోల్ శ్రీనివాస్, మాచర్ల పాండు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎదులబాద్ గ్రామంలోని ఏడో వార్డులో జెండా ఆవిష్కరణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భూమయ్య నర్సింగరావు, మహేష్, జనార్ధన్, అశోక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## యేసయ్యలో ఉన్న వారు దేనికి భయపడవద్దు: బ్రదర్ డ్యానీ ప్రేమ్ సన్



బైబిల్ సందేశాలను అందచేస్తున్న బ్రదర్ చార్లెస్ డ్యాని ప్రేమ్ సన్

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

భయపడకుము నేను నీ దేవుడనయై యున్నాను అని చెప్పిన యేసు క్రీస్తు మార్గంలో నడిచేవారు దేనికి భయపడవద్దు అని విజయనగరం కు చెందిన బ్రదర్ చార్లెస్ డ్యానీ ప్రేమ్ సన్ అన్నారు. రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో ఆదివారం జరిగిన ఆరాధనలో ఆయన బైబిల్ సందేశాలను వివరించారు. లేని దానిని ఊహించుకోవడమే భయం అని గుర్తు చేశారు. భయాన్ని జయించి ముందుకు సాగాలన్నారు. నమ్మకం లేనివారు, ఆధారం లేని వారు, ఒంటరిగా ఉండేవారు భయపడతారని... తండ్రి అయిన దేవునికి చెందిన మనము భయపడకూడదు అన్నారు. భయం జీవం లేని పదం అని గుర్తు చేశారు. యెషయా 41:10 లో ఉన్న ప్రకారం భయపడకుము నేను నీ దేవుడనై ఉన్నాను... దిగులు పడకుము నేను నిన్ను బలపరుతును ...నీకు సహాయము చేయు వాడను నేనే ...అనే మాటలను గుర్తు చేసుకోవాలన్నారు. దేవునికి దగ్గరగా ఉండాలని అప్పుడే విశ్వాసము పెరుగుతుందన్నారు. సామాన్యుడైన దావీదు బలవంతుడైన గొల్యాదును దేవుని సహకారంతో జయించాడన్నారు. దేవుని పై ఉన్న నమ్మకంతో పేతురు నీటిపై నడిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి, బ్రదర్ గ్లాడి ప్రేమ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో అమావాస్య పూజలు





**కేటిదొడ్డి, జనవరి 18(ప్రభాత ఉదయం)**

అమావాస్య సందర్భంగా కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కన్నుల పండువగా స్వామి వారి కళ్యాణోత్సవం**

అమవాస్య సందర్భంగా పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభి షేకం, దీక్షా హోమం, శాంతిహోమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు.



పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య కుటుంబ సభ్యులు

## శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామిఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య.. స్వామి వారిని దర్శించుకున్న గద్వాల డీఎస్పీ మొగులయ్య కుటుంబ సభ్యులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 18(ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి మండలం వెంకటాపురం వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ ఈఓ పురేందర్ గద్వాల డీఎస్పీ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.




ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది సభకు తరలి వెళ్తున్న గద్వాల జిల్లా పార్టీ నాయకులు

## సిపిఐ శతాబ్ది సభలకు బయలుదేరిన గద్వాల జిల్లా పార్టీ నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 18(ప్రభాత ఉదయం)**

ఖమ్మంలో జరిగే సీపీఐ శతాబ్ది సభకు గద్వాల జిల్లా సీపీఐ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. గద్వాల పార్టీ క్యాడర్ వాహనాల్లో గద్వాల నుంచి ఖమ్మం కు తరలి వెళ్లడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు ఈసందర్బంగా అయన మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్బంగా పెద్ద ఎత్తున ఉత్సవాలను ఖమ్మం జిల్లా లో జరపడం జరిగిందని పార్టీ చేసిన త్యాగాలను పోరాటాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తు లో పెదాలకోసం వందేళ్ల స్ఫూర్తి తో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని దేశంలో విచ్ఛిన్నకర విధానాలకు పార్టీలకు వెతిరేకంగా పోరాడుతామన్నారు. ఉన్న చట్టాలను కాపాడుకుంటూ మంచి చట్టాల రూపాకల్పన కోసం మరింత కార్యక్రమాలు సాగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, కృష్ణ, ఆశన్న, రవి, నాగార్జున,టీపీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరసింహ, కిష్టప్ప, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రవీణ్,పరమేష్, వెంకటేష్,భారత్ నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించిన జనగామ రవాణా అధికారులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 18(ప్రభాత ఉదయం):**




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఖమ్మం సభకు బయలుదేరిన దేవరుప్పుల మండల సిపిఐ నాయకులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 18(ప్రభాత ఉదయం):**

భారత దేశం గడ్డం పై భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ )వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రం లో జరుగుతున్న మహాసభ కు జిల్లా లోని దేవరుప్పుల మండలంలో వివిధ గ్రామాల నుండి సిపిఐ పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు రెండు బస్సు లలో దాదాపు 110 మంది ఆదివారం బయలుదేరారు.ఈ బహిరంగ సభకు వెళ్లే బస్సు లకు రైతు సంఘం జిల్లా నాయకులుబిల్లా తిరుపతి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సభకు బయలు దేరిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య, సీనియర్ నాయకులు బెజగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, గోడిశాల శ్రీనివాస్, సిహెచ్ రమేష్, ఆగయ్య, భాషిపాక సోమన్న, హమారీ సంఘ నాయకులు భాను, భవన నిర్మాణ సంఘ నాయకులు, తదితరులు వెళ్లారు.

## జనగామ జిల్లా బిసి సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు
# బిసి జేఏసీ ఆధ్వర్యంలో సన్మానం

**బీసీల సభలో ప్రభుత్వంపై తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 18 (ప్రభాత ఉదయం):**



జనగామ జిల్లా బిసి జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా బిసి సర్పంచ్, ఉపసర్పంచ్ లు గా గెలుపుండిన వారిని బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం బీసీ జేఏసీ చైర్మన్ సేవెల్లి సంపత్ అధ్యక్షతన, జేఏసీ గౌరవ అధ్యక్షులు కల్నల్ మాచర్ల బిక్షపతి నేతృత్వంలో ఘనంగా సన్మానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వంపై, అధికార పార్టీ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీ సభకు రావొద్దని ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, యశస్విని రెడ్డి చెప్పడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. జనగామ జిల్లాలో ఉన్న సుమారు రెండు వేల ఆటోలకు చలాన్లు విధించడం బీసీలపై ప్రభుత్వ దాడిగా అభివర్ణించారు. గొర్ల సంఖ్యపై మాట్లాడిన ప్రభుత్వం, గొల్ల-కురుమలు ఎంత మంది ఉన్నారో చెప్పలేదని విమర్శించారు. జిల్లాలో లక్ష నలభై వేల మంది కంట్రోల్ బియ్యం తింటున్నారని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు. బీసీల ఓట్లతో గెలిచిన నాయకులు, రిజర్వేషన్లు ఇవ్వనప్పుడు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీల సొమ్ముతో అధికారాన్ని అనుభవిస్తూ మళ్లీ బీసీలపైనే పెత్తనం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దమ్ముంటే బీసీల ఓట్లు వద్దని ఏ రాజకీయ నాయకుడైనా చెప్పాలని సవాల్ విసిరారు. బీసీల ఓట్లు బీసీలకే వేస్తే ఇతరుల ఓట్లు అవసరం లేదన్నారు. బీసీలు ఇక టికెట్లు అడుక్కోవాల్సిన అవసరం లేదని, బీసీలే టికెట్లు ఇచ్చే స్థాయికి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే జనగామ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ జేఏసీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం బీసీల కోసం రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి, కేవలం రూ.11 వేల కోట్లు మాత్రమే కేటాయించి, అందులో రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆరోపించారు. బీసీలకు రాజ్యాధికారం తీసుకురావడమే తన లక్ష్యమని, పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ కమిటీ సభ్యులు మంగంపల్లి రాజు, జాయ మల్లేష్, పండుగ హరీష్ ముదిరాజ్, పాశం శ్రీశైలం, కట్ల సదానందం, నిమ్మల కుమారస్వామి యాదవ్, దూడల సిద్ధయ్య గౌడ్, అవినాష్, రేఖా రాజు, మౌనిక యాదవ్, గంగాభవాని, కొలిపాక నరసింహులు, కొండయ్య యాదవ్, గట్టయ్య యాదవ్, పిట్టల సురేష్, కౌశిక్, చౌదర్పల్లి శేఖర్, చిర్ర వీరస్వామి, సింగిరి ప్రశాంత్ యాదవ్, చింతకింది మల్లేష్, దిగోజు సాంబయ్య, గన్ను కార్తీక్, ఆసర్ల సుభాష్, రమేష్ గౌడ్, పులిగిల్ల శివ యాదవ్, ఎదునూరి మదర్ తదితరులు పాల్గొన్నారు.



## కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడు నందమూరి తారక రామారావు

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని వసంత నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడని కొనియాడారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు జివిఆర్, గోపిశెట్టి రఘు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, రామారావు చౌదరి, కిలారి బాబు, కొల్లి సత్యనారాయణ, చావా శ్రీనివాసరావు, ఏకనారాయణ, పొడుగు అప్పారావు, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్ రాజు, జనార్దన్, నాని, కమ్మ సంఘ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ ఘన నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీడీపీ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఒక్కటై ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తగా, ఎన్టీఆర్ ప్రాంగణం భావోద్వేగాలతో నిండిపోయింది. ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ ఈ సందర్భంగా తెలిపారు.



## గౌలిగూడ ప్రజల కలను సాకారం చేస్తా: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాకతో మురిసిన గ్రామ ప్రజలు**

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18 (ప్రభాత ఉదయం)**

"గౌలిగూడ ప్రజల కలను సాకారం చేస్తా" ఉ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం నేరడిగొండ మండలంలోని గౌలిగూడ గ్రామస్తుల ఆహ్వానం మేరకు బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గ్రామాన్ని సందర్శించగా, గ్రామమంతా ఏకమై డప్పులతో, స్టెప్పులతో, పూల వర్షంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను గజమాలలు వేసి, పుష్పవర్షం కురిపిస్తూ ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, "గౌలిగూడ గ్రామంలో ఇకపై పరి గుడిసెలు లేకుండా చూస్తాను. ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా పూర్తి బాధ్యత తీసుకుంటాను. గ్రామ అభివృద్ధి నా ప్రాధాన్యత. గౌలిగూడకు మొట్టమొదటిసారిగా రూ. కోటి యాభై లక్షలతో బీటీ రోడ్డును మంజూరు చేయించాను. ఇది గ్రామానికి శాశ్వత మార్పు తీసుకువస్తుంది" అని తెలిపారు. గ్రామ ప్రజల మౌలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని, రహదారులు, గృహనిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చైతన్య విలాస్ కాలనీ లో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

## చిన్నారులకు ఆటల పోటీలు

**రాజేంద్రనగర్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

నేటి బాలలే రేపటి పౌరులు అని, అందుకే వారికి జాతీయ పండుగలైన గణతంత్ర్య దినోత్సవ వేడకల సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిం చి చైతన్యం చేయడానికి కృషి చేస్తున్నామని బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నరసింహం, వైద్య, వేణుగో పాల్, రామక్రిష్ణారెడ్డి అన్నారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ డివిజన్ పరిధిలోని ఉప్పర్పల్లి చైతన్య విలాస్ కాలనీ లో ఆదివారం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పండుగలు, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులు, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విదంగా పనిచేసిన వారి గురించి చిన్నారులకు తెలియజేసి వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేసు బిన్నామన్నారు. కార్యక్రమంలో కాలనీ కి చెందిన బుచ్చయ్య, నగేశ్, అనీష్ కుమార్, రమణ, కన్నం, దీపక్ లు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ ఆదర్శనీయుడు

**ఎన్టీఆర్ జయంతి సందర్భంగా**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఘన నివాళి**

**పటాన్ చెరు జనవరి 18 (ప్రభాత ఉదయం):**

పేదల పెన్నిధిగా పేరుగాంచిన నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండ్ల మహేంద రెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను ఆయన స్మరించుకున్నారు. సినీ రంగంలో ధృవతారగా, రాజకీయ రంగంలో ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన వ్యక్తి అని మహేందర్ రెడ్డి కొనియాడారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర గతినే మార్చారని మహేందర్ రెడ్డి గుర్తు చేశారు.



## రాజకీయాలకు నూతన పునాదులు వేసిన మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్

**తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్**

**ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

రాజకీయాలకు నూతన నిర్వచనం తెలిపిన మహానుభావుడు, నటసార్వభౌముడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు అని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. తెలుగుదేశం నాయకులు దీపక్ చౌదరి ఆహ్వానం మేరకు జేఎన్టీయూ దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతూ నందమూరి తారక రామారావు నటసార్వభౌముడు అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపచేసిన మహనీయుడు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి తెలుగు జాతిని భారత దేశం గర్వపడేలా చేశారని అన్నారు. రామరావు స్ఫూర్తి తో ప్రస్తుత రాజకీయ నాయకులు రాష్ట్రలను పాలించాలని అన్నారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో దోహదం: బిజెపి

**జిల్లా కార్యదర్శి మోంద్ర కొమరయ్య**

**రాజేంద్రనగర్, జనవరి18 (ప్రభాత ఉదయం)**

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో దోహదపడతాయని బిజెపిజిల్లా కార్యదర్శి మోంద్ర కొమరయ్య అన్నారు. ఆదివారం బిజెపి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ సమక్షంలో మెగా హెల్త్ క్యాంప్ డెక్కన్ విజన్ ఐ కేర్ నాయకత్వంలో నిర్వహించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సుఫియాన్ ఈ శిబిరం ప్రజలకు పూర్తి కంటి పరీక్షలు, వినికిడి సహాయ అంచనాలు, రక్తపోటు పరీక్షలు, డయాబెటిక్ పరీక్షలు, దంత పరీక్షలు, ఆర్థోపెడిక్ , ఇతర సాధారణ ఆరోగ్య సేవలతో సహా అనేక రకాల ముఖ్యమైన ఆరోగ్య సేవలను అందించారు. ఈ చౌరవ నివారణ ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించడం, సమాజంలో ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ శిబిరానికి లిన్యా హోప్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్, మాక్సీ విజన్ ఐ హాస్పిటల్, క్లోవ్ డెంటల్, మెడికవర్ హాస్పిటల్స్ , జర్మన్‌టెన్ హాస్పిటల్స్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కొమురయ్య మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయడంలో మద్దతు ఇచ్చే అన్ని ఆసుపత్రులు, వైద్యులు, నిర్వాహకులు మరియు వాలంటీర్లకు వారి అంకితభావం సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో లకన్, ఉమాజీ బంటీ రాజు, శశికాంత్ శర్మ, వెంకట్ రెడ్డి, విజయ్ రావుత్, ఆర్థోపెడిక్ డాక్టర్ శివారెడ్డి, ఆడియాలజిస్ట్ సందీప్ చారిలి వంటి వైద్య బృందానికి తోడ్పాటు అందించారు.

## హైదరాబాద్ వద్దు... సైబరాబాద్ ముద్దు. అంటూ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసిన పి కార్తీక్ రెడ్డి





హైదరాబాద్ వద్దు... సైబరాబాద్ ముద్దు అంటూ శ్రీరాంనగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి

**బుద్వేల్, జనవరి 18 (ప్రభాత ఉదయం):**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పోరేషన్ లో కలిపితే, ఇక్కడి పోలీస్ స్టేషన్ల ల పరిధిని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో కలిపితే అనేక ఇబ్బందులు వస్తాయని చెబుతు ఆదివారం రాత్రి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి పాత కర్నూల్ రోడ్డు పరిసర బస్తీలలో అవగాహన కల్పిం చారు. హైదరాబాద్ వద్దు .. సైబరాబాద్ ముద్దు అంటు నినాదాలు చేస్తు బస్తీలలో ప్రజలకు ఇం టింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ నియోజకవర్గం మొదటి నుంచి ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ ఏసీపీ, డీసీపీ పరిధిని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో విలీనం చేసిన ప్రభుత్వం భవిష్యతు .లో ఈ ప్రాంతాన్ని నూతనంగా ఏర్పాటు చేయనున్న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపే ప్రమాదం ఉందన్నారు. అలా కాకుండ సైబరాబాద్ కార్పోరేషన్ పరిధిలోకి తీసుకురావాలని ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా అవగాహన కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్, నోముల రాము యాదవ్, కొంపల్లి జగదీష్ అక్కెం రాఘవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలి..

## నాయకులు గద్దెలు దిగాలి : సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి.. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉండొద్దని ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ నాయకుడు కేసీఆర్‌ను వంద మీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలని, బీఆర్ఎస్ నాయకులు గద్దెలు దిగాలి... ఊళ్లల్లో ఆ పార్టీ దిమ్మెలు కూలాలని, అప్పుడే నందమూరి తారక రామారావుకు, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నిజమైన నివాళులర్పించినవారమవుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నేరు లింక్ కెనాల్, జేఎన్టీయూ, నర్సింగ్ కళాశాలలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి ప్రసంగించారు.

వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నాం..

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్రంలో ఇద్దరు గొప్ప వ్యక్తులు సీఎంలుగా పనిచేశారని, వారి స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలని, పేదవారి కడుపునింపాలని రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ ఒకరైతే.. రైతులకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు అందజేసిన రాజశేఖర్ రెడ్డి మరొకరని కొనియాడారు. వారిద్దరి స్ఫూర్తితోనే రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ఉచితంగా సన్న బియ్యం రూపంలో అందజేస్తున్నామని, 24 గంటలపాటు రైతులకు, ప్రజలకు నిరంతర విద్యుత్ అందజేస్తున్నామని, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఇస్తున్నామని వెల్లడించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డులేనివారికి అందజేయాలని ఆ శాఖ మంత్రికి సీఎం సూచించారు. త్వరలో భద్రాచలం రాములవారి మందిరాన్ని అయోధ్య రామమందిరాన్ని తలపించేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు.

# ఒకసారి టచ్ చేసి చూడు..
# దిమ్మతిరిగేలా బదులిస్తాం: హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా(ఞ) వేదికగా పోస్టు పెట్టారు. "ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్రే.. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. ఆయన రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉంది. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ, ప్రజాస్వామ్య ద్రోహి రేవంత్. ఎన్టీఆర్ జన్మపర్యంతం ద్వేషించిన కాంగ్రెస్‌లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి రేవంత్. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్న కాంగ్రెస్ ద్రోహి రేవంత్. కంచె చేను మేసినట్టు తానే ముఖ్యమంత్రి అయి ఉండి, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ద్రోహి రేవంత్.దేశవ్యాప్తంగా బీజేపీ సర్కార్‌ను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ ఉంటే.. రేవంత్ మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నారు. దీనికి తోడు టీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపించడం. వీటి వెనుక మతలబు ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ శత్రువులైన బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. పగలు రాహుల్ గాంధీ జపం.. రాత్రి బీజేపీ, టీడీపీ దోస్తీ.. రేవంత్ రాజకీయ యాత్ర మొత్తం గురువు చంద్రబాబు కనుసన్నలలోనే సాగుతున్నది. సోనియా గాంధీ ఇచ్చిన సీఎం పదవిని అనుభవిస్తూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమలం చెంతన, కమలానికి కాపు కాస్తున్న బాబు చెంతన చేరడం రేవంత్ ద్రోహబుద్ధికి పరాకాష్ట. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను



ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. ఇది నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుంది. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది?. సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారు?. చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా?. రాజకీయంగా ఎదుర్కోలేక, భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనం. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్ దిమ్మతిరిగేలా బదులిస్తాం, ప్రజాక్షేత్రంలో ప్రజల చేతనే గుణపాఠం నేర్పుతాము. తెలంగాణలో రాజ్యాంగం అమలవుతోందా లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా?' అని హరీష్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



# తెలుగుజాతి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ఎన్టీ రామారావు

### పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

తెలుగుజాతి ఇలవేలుపు, మరణం, జననం విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆ మహానుబావుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు అని తెలియజేసారు. అన్న అనే పదానికి మారుపేరు, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన మహానుభావుడు అని అన్నారు. ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు.రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడని, పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు తపించారు. తెలుగు వారి అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం అలుపెరగని పోరాటం చేసిన యుగపురుషుడు, తెలుగు కీర్తి, తెలుగు ఠీవి, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా వారు ఎప్పటికీ జనం గుండెల్లో కొలువై ఉంటారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు,శ్రేయభిలాషులు, మిత్రులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

సంక్రాంతి పండుగ సందర్భంగా తన సొంత గ్రామంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి జనంపల్లి పురేందర్ రెడ్డి సంక్రాంతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన ఇంటి విలవేల్పు శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సన్నిధిలో పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు సమక్షంలో బంధువులు మిత్రులను అందరితో కలిసి ఘనంగా సంక్రాంతి వేడుకలు సంతోషంగా నిర్వహించుకున్నారు.

### పశ్చాత్తాపం చెంది.. తిరిగి
# గులాబీ గూటి చెంతకు..

### కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పుచేసా: పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 18 (ప్రభాత ఉదయం):**



పశ్చాత్తాపం కు మించిన ప్రాయశ్చిత్తం లేదు అనే నానుడిని నిజమని నిరూపించారు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. గత కొంతకాలంగా అనధికారికంగా కాంగ్రెస్ పార్టీ తో అంటకాగి, తత్వం బోధపడిన తర్వాత సొంత పార్టీలో చేరేందుకు ఆయన రంగం సిద్ధం చేసుకున్నారు. ఆదివారం పటాన్ చెరు లో జరిగిన ముఖ్య నేతల భేటీ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి తన మనసులో మాటను బయట పెట్టారు. కాంగ్రెస్ పార్టీలో చేరి తాను తప్పుచేసా అని ఆయన చెప్పుకొచ్చారు. కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీలో అనధికారికంగా కొనసాగారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆయన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తిగా కొనసాగే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇటీవల ముగిసిన పంచాయితీ ఎన్నికల ఫలితాలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఇబ్బందులు సృష్టించాయి. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధి విస్తరణ, మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన తాను పోటీ చేసి గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ లో తిరిగి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు సంకేతాలు పంపించారు. అతి త్వరలో ఆయన తిరిగి పార్టీలో చేరే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపు ఇవ్వడం నియోజకవర్గ పరిధిలో తీవ్ర చర్చనీయాంశమైంది. పటాన్ చెరు నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ నుండి ఎలాంటి స్పందన లేదు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జనవరి 18 (ప్రభాత ఉదయం)**

నియోజకవర్గ ప్రజల కు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వెంకటాపురం , నేరేడ్ మెట్ డివిజన్ల కు చెందిన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మొత్తం రూ.1,99,500/- మంజూరు కాగా, ఆ మంజూరైన చెక్కులను మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు తన చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా పలువురు రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన రేషన్ కార్డులను అందజేశారు. లబ్ధిదారుల వివరాలు వరుసగా వెంకటాపురం డివిజన్ వాసులు అది లక్ష్మీ కి 60వేలు, రామ్మోహన్ రావు 15వేలు,నేరెడ్ మెట్ డివిజన్ సాయినాథ్ కి 42 వేలు సాయినాథ్ రూ.22,500, శిరీష 60 వేలు రేషన్ కార్డు అర్హులు ప్రియాంక, స్వప్న, రాంబాయి,మాధవి, మంజుల ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... పేద , మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, కరంచంద్, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంత్ రావు , మధుసూదన్ రెడ్డి,చిందం శ్రీనివాస్, రమేష్, రఘుపతి రెడ్డి,రవీందర్,జె కే సాయి గౌడ్, సుమన్ గౌడ్, నవీన్ రాజ్, అవినాష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్.. జీవన్ రెడ్డి
# ఇంటి పార్టీ కాదు: సంజయ్

### మాజీ మంత్రి జీవన్ రెడ్డికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కౌంటర్

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. ఆదివారం సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ జీవన్ రెడ్డి ఇంటి పార్టీ కాదు.. పదే పదే తనపై విమర్శలు చేయడం సరికాదు అని అన్నారు. ఫిరాయింపులపై మాట్లాడే హక్కు జీవన్ రెడ్డికి ఏమాత్రం లేదని మండిపడ్డారు. జగిత్యాల అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు, అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. కాగా, ఇటీవల మున్సిపల్ ఎన్నికల సీట్ల పంపిణీ విషయంలో జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో సంజయ్ జోక్యం చేసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ క్రమంలోనే పలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇవాళ సంజయ్ మాట్లాడుతూ జీవన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. ఇదిలా ఉంటే.. మున్సిపల్ ఎన్నికల వేళ ఇరు నేతల మధ్య వివాదం తారా స్థాయికి చేరడం కాంగ్రెస్ నేతలను కలవరపాటుకు గురిచేస్తోంది. అధిష్టానం కలుగజేసుకుని సమస్యను సర్దుమణిగేలా చూడాలని పార్టీ కార్యకర్తలు విజ్ఞప్తులు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608